


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 10 | జూలై | 2026 | పేజీలు: 08




# ప్రజల గొంతుకగా జర్నలిజం

## ప్రజాస్వామ్యానికి జర్నలిజం నాలుగో స్తంభం

**వేగంతో పాటు వాస్తవికత ఉండాలి**

**జర్నలిస్టుల హెల్త్ కార్డుల సమస్యను త్వరలో పరిష్కరిస్తాం**

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**





**సంగారెడ్డి, అక్షిత బ్యూరో :** ప్రజాస్వామ్య వ్యవస్థకు జర్నలిజం నాలుగో స్తంభమని, వార్తల ప్రసారంలో వేగం ఎంత అవసరమో విశ్వసనీయత అంత కంటే ముఖ్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సత్యం, నైతికత, సామాజిక బాధ్యతలను జర్నలిజం ఎల్లప్పుడూ పరిరక్షించాలని ఆయన సూచించారు. గురువారం సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంగారెడ్డి జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ..మిగతా 2లో

# ఆరుతడి పంటలు మేలు

**జలాశయాల్లో తగ్గిన నీటిమట్టం**

**కలెక్టర్ చంద్ర శేఖర్**



**నల్గొండ, అక్షిత బ్యూరో :** ఎల్ నినో ప్రభావం వల్ల ఈ సంవత్సరం వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున, అలాగే ప్రస్తుతం రిజర్వాయర్లలో ఉన్న నీటి నిలువలను ఆధారం చేసుకుని ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో ..మిగతా 2లో



# 9 రోజుల్లో... 9 వేల కోట్లు

**రైతుల ఖాతాల్లో భరోసా**

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

2

**తెలంగాణ చరిత్రలోనే అతిపెద్ద రైతు ఆశీర్వాద సభకు చింతకాని వేదిక**

**150 స్టాల్స్ ఏర్పాటు అంచనాలకు మించి**

**11 వేల మంది రైతుల హాజరు**

**మెగా రైతు మేళాలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

# స్వయం సమృద్ధి దిశగా పంచాయతీలు

**ఆర్థిక బలోపేతమే లక్ష్యం**

**ప్రణాళికాబద్ధ పాలనతో గ్రామాభివృద్ధి**

**మంత్రి సీతక్క**

**గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలపై సర్పంచులకు శిక్షణ**

**16వ ఆర్థిక సంఘం నిధులను నిబంధనల ప్రకారమే వినియోగించాలని ఆదేశం**

**గ్రామసభల భాగస్వామ్యంతో పారదర్శక పాలనకు మంత్రి సీతక్క పిలుపు**



**ములుగు, అక్షిత ప్రతినిధి :** గ్రామ పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ..మిగతా 2లో

## ప్రజల గొంతుకగా జర్నలిజం

**మొదటి పేజీ తరువాయి...**

ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, సంగారెడ్డి వేదికగా జర్నలిస్టుల మహాసభ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిస్టులు ప్రజల గొంతుకగా, సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా బాధ్యతాయుత పాత్ర పోషిస్తున్నారని మంత్రి కొనియాడారు. వేగవంతమైన సమాచార ప్రసారంతో పాటు వార్తలలో వాస్తవికత, విశ్వసనీయత, నైతిక విలువలు పాటించడం జర్నలిజం యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న హెల్త్ కార్డుల సమస్యను ప్రభుత్వం సమీక్షిస్తోందని, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకొని సమస్యను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. మీడియా ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంతో పాటు సమాజంలో చైతన్యం కల్పించే కీలక బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, జిల్లా అధ్యక్షులు బండారి యాదగిరి, ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, మాజీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్షులు, నాయకులు ఫైజల్, పానుగంటి కృష్ణ, అనిల్ కుమార్, ఆసిఫ్ , సిద్ధన్న పాటిల్, మునిపల్లి యాదగిరి, మున్సిపల్ చైర్పర్సన్ లు వనిత, అంజమ్మ, జిల్లా సీనియర్ జర్నలిస్టులు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలు మేలు

**మొదటి పేజీ తరువాయి...**

సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసి రైతులు ఎలాంటి పంటలు వేసుకోవాలో పూర్తి అవగాహన కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం, సాగునీటి ప్రాజెక్టులలో ప్రస్తుత నీటి వనరుల అందుబాటు, రిజర్వాయర్ల పరిస్థితి, వర్షపాతం, రానున్న రోజులలో వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పంటల సాగులో రైతులకు అవగాహన కల్పించే విషయమై గురువారం ఆయన జిల్లా కలెక్టర్లు, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, చిన్న నీటిపారుదల తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఎల్ నినో ప్రభావం వల్ల ఈ సంవత్సరం ఈ రోజు( జూలై 9) వరకు గత సంవత్సరం తో పోలిస్తే వర్షాలు 15 నుండి 20 శాతం తక్కువగా ఉన్నాయని, అలాగే వాతావరణ శాఖ నివేదికల ప్రకారం పరిస్థితి ప్రమాదకరంగా లేకపోయినప్పటికీ రానున్న రోజుల్లో ప్రధాన రిజర్వాయర్ల లో నీరు తక్కువగా ఉండడం, అలాగే వర్షపాతం కూడా తగ్గే అవకాశం ఉందన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్లు నీటిపారుదల, వ్యవసాయ, ఉద్యాన, తాగునీరు తదితర శాఖల అధికారులను సమన్వయం చేసుకొని సమావేశాలు నిర్వహించి పంటల సాగుపై రైతులకు నిజమైన పరిస్థితిని వివరించి చెప్పాలని ఆదేశించారు. ప్రతివారం జిల్లా కలెక్టర్లు నీటిపారుదల, వ్యవసాయ అధికారులతో సమీక్షించుకోవడమే కాకుండా, రైతులకు ఎప్పటికప్పుడు ఎలాంటి పంటలు వేసుకోవాలో అవగాహన కల్పించాలని చెప్పారు. అందుకు తగ్గట్టుగా జూలై 15, 30, ఆగస్టు 15, ఇలా 15 రోజులకు ఒకసారి కాంటింజెంట్ ప్రణాళిక రూపొందించాలన్నారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాలలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద ప్రస్తుతం ఉన్న పరిస్థితులను రైతులందరికీ తెలియజేయాలని నల్గొండ, సూర్యాపేట జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అలాగే ఇతర జిల్లాలలో కూడా జిల్లా కలెక్టర్లందరూ ఆయా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశాలు నిర్వహించి సాగునీటి పరిస్థితులపై చర్చించాలని, ఉన్న నీటి వనరుల ఆధారంగా రాబోయే వర్ష సూచనలను ఆధారం చేసుకుని రైతులందరికీ సమగ్రంగా తెలియజేయాలని ఆదేశించారు.

ఈ సంవత్సరం ఇప్పటివరకు 20,000 ఎకరాలలో వరి సాగు చేయవలసి ఉండగా, 10000 ఎకరాలలో మాత్రమే వరి వేయడం జరిగిందని, మూడు లక్షల ఎకరాలలో పత్తి సాగుకు గాను, 5,57,000 ఎకరాలలో పత్తివేసారని, రైతులను ఆరుతడి పంటల వైపు ప్రోత్సహిస్తున్నామని, రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి పిఎసిఎస్ ల ద్వారా కూడా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, ఉద్యానాధికారి శేఖర్ ,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఆయా ప్రాజెక్ట్ ల ఇంజనీర్లు, చిన్న నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# 9 రోజుల్లో...9 వేల కోట్లు

**రైతుల ఖాతాల్లో భరోసా**

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**తెలంగాణ చరిత్రలోనే అతిపెద్ద రైతు ఆశీర్వాద సభకు చింతకాని వేదిక**

**తక్కువ నీటితో అధిక ఆదాయం వచ్చే పంటలపై రైతులు దృష్టి పెట్టాలి**

**150 స్టాల్స్ ఏర్పాటు అంచనాలకు మించి 11 వేల మంది రైతుల హాజరు**

**మెగా రైతు మేళాలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో గురువారం నిర్వహించిన మెగా రైతు మేళాకు రైతులు విశేషంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మంత్రివర్గం రైతుల అవసరాలు వ్యవసాయ రంగ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందన్నారు.

విత్తనం వేసినప్పటి నుంచి పంట కొనుగోలు వరకు ప్రతి దశలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటోందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమంపై ప్రతిపక్షాలు అనవసర విమర్శలు చేస్తున్నాయని తమ ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా చేతల్లో చూపించే ప్రభుత్వమని అన్నారు.

దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన నాగార్జున సాగర్ శ్రీరాం సాగర్ కడెం వంటి సాగునీటి ప్రాజెక్టులు నేటికీ రైతులకు నీరందిస్తున్నాయని గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం కుంగిపోవడం ఆ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి కుటుంబానికి వ్యవసాయంతో అనుబంధం ఉందని అందుకే ఇక్కడ రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు.

ప్రభుత్వానికి అనేక సమస్యలు ఉన్నప్పటికీ ధాన్యం మొక్కజొన్న తదితర పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేశామని తెలిపారు. వ్యవసాయ ఆధునికీకరణ కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ఖమ్మం నుంచి ఆదిలాబాద్ వరకు ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును విస్తరిస్తున్నామని తెలిపారు.రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యామ్నాయ పంటలపై శాస్త్రవేత్తలతో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూలై 10న జరిగే రైతు ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి సహా తెలంగాణ మంత్రివర్గం మొత్తం హాజరవుతుందని అన్నారు.ప్రస్తుతం రైతులకు అందుతున్న ప్రతి నీటి చుక్క కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల ద్వారానే వస్తోందని తెలిపారు. రైతులను మాయమాటలతో మోసం చేసే పార్టీలకు ప్రజలు అవకాశం ఇవ్వబోరని అన్నారు.రైతు సంక్షేమానికి పునాదులు వేసిన ప్రభుత్వాలను రైతులే కాపాడుకుంటారని ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్న అబద్ధాలను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. చింతకాని మండలంలో మూడు లక్షల మంది రైతులతో భారీ రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులను రైతులకు అందించాలనే లక్ష్యంతో స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. రైతుల అభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని శాస్త్రవేత్తలు చెప్పే అంశాలను రైతులు శ్రద్ధగా విని గ్రామాలకు తీసుకెళ్లాలని కోరారు.

ఆధునిక సాగు పద్ధతులు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయంతో పాటు ఫిషరీస్ హార్టికల్చర్ తదితర అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జూన్ 30న నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభ వర్షాల కారణంగా జూలై 10వ తేదీకి వాయిదా పడిందన్నారు.

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు విచ్చేయనున్నారని రైతు ఆశీర్వాదం పేరుతో మూడు లక్షల మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొంటూ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ జిల్లా వ్యవసాయ అధికారి ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సమృద్ధి దిశగా పంచాయతీలు

**మొదటి పేజీ తరువాయి...**

దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు లీలా గార్డెన్‌లో నిర్వహించిన గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, సర్పంచుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క, గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర, నిధుల సమర్థ వినియోగం, పారదర్శక పాలనపై దిశానిర్దేశం చేశారు.

**గ్రామ పాలనపై పూర్తి అవగాహన అవసరం : మంత్రి సీతక్క**

ఇటీవల ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పాలన, చట్టాలు, విధివిధానాలు, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, ఆర్థిక నిర్వహణ, పారదర్శక పాలనపై సమగ్ర అవగాహన కల్పించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజాప్రతినిధులు తమ అధికారాలు, బాధ్యతలు, చట్టాలపై పూర్తి అవగాహనతో పనిచేయాలని సూచించారు.

**గ్రామసభలతోనే సమగ్ర అభివృద్ధి**

గ్రామాభివృద్ధి పనులు ప్రజల అవసరాలను ఆధారంగా చేసుకుని వార్షిక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం చేపట్టాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు. గ్రామసభలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తేనే స్థిరమైన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు.

**నిధుల వినియోగంలో నిబంధనలు తప్పనిసరి**

16వ ఆర్థిక సంఘం నిధులు అమల్లోకి వస్తున్న నేపథ్యంలో ప్రతి సర్పంచ్ నిధుల వినియోగ మార్గదర్శకాలు, అనుమతించబడిన పనులు, వ్యయ నియమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని మంత్రి సూచించారు. అవగాహన లోపంతో నిబంధనలకు విరుద్ధంగా నిధులు వినియోగిస్తే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని హెచ్చరించారు.

**స్వంత ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టి**

టైడ్ ఫండ్స్, అన్‌టైడ్ ఫండ్స్, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు, గ్రామ పంచాయతీల స్వంత ఆదాయ వనరులకు ప్రత్యేక నిబంధనలు ఉంటాయని, వాటికి అనుగుణంగానే ఖర్చు చేయాలని మంత్రి తెలిపారు. పన్నులు, ఫీజుల వసూళ్లను పెంచి గ్రామ పంచాయతీలను ఆర్థికంగా స్వయం సమృద్ధి దిశగా తీసుకెళ్లాలని సూచించారు.

**జీపీ-సాప్‌తో ప్రాధాన్య పనుల అమలు**

జీపీ-సాప్ ద్వారా గ్రామ అవసరాలను గుర్తించి తాగునీరు, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, హరితహారం, పర్యావరణ పరిరక్షణ, రహదారులు, మురుగు నీటి పారుదల, ప్రజా ఆరోగ్యం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. ప్రతి పనిని నాణ్యతతో, పారదర్శకంగా అమలు చేయాలని సూచించారు.

**ప్రత్యేక నిధులను కలపరాదు**

ఎమ్మెల్యేలు, మంత్రులు లేదా ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే ప్రత్యేక నిధులను గ్రామ పంచాయతీ నిధులతో కలిపి వినియోగించరాదని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి నిధిని దాని ఉద్దేశానికి అనుగుణంగానే వినియోగిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు.

**సమన్వయంతోనే ప్రభుత్వ లక్ష్యాల సాధన**

గ్రామాభివృద్ధిలో సర్పంచులు, కార్యదర్శులు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు ప్రజలకు చేరువవుతాయని మంత్రి సీతక్క అన్నారు. గ్రామ పంచాయతీలను స్వయం సమృద్ధి దిశగా తీర్చిదిద్దేందుకు ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

అంతకుముందు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా ప్రత్యేక అధికారి సురేష్ బాబు సర్పంచులకు శిక్షణ కార్యక్రమం లక్ష్యాలు, గ్రామాభివృద్ధిలో వారి బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, వైస్ చైర్మన్ సారంగం, డీపీఓ వెంకయ్య, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, ఎంపీడీవోలు, ఎంపీఓలు, గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# రీసర్వే పనులు వేగవంతం చేయాలి

### సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




**గద్వాల అక్షిత న్యూస్:** ప్రభుత్వం మొదటి దశలో జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో రీసర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం హైదరాబాద్ నుంచి రెవిన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, సర్వే కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), సంబంధిత అధికారులతో రీసర్వేపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోటిఫై చేసిన ప్రతి గ్రామంలో గ్రామ సభలను ఆలస్యం చేయకుండా నిర్వహించి, వెంటనే రీసర్వే పనులను ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు.



గ్రామసభల నిర్వహణను వాయిదా వేయకుండా, ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. లైసెన్స్ సర్వేయర్లతో పాటు రెగ్యులర్ సర్వేయర్లను కూడా రీసర్వేలో వినియోగించాలని, లైసెన్స్ సర్వేయర్లు చేసే పనిని మండల సర్వేయర్లు తప్పనిసరిగా పర్యవేక్షించాలని సూచించారు. రెవెన్యూ సిబ్బందికి సర్వేపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, ప్రతి శిక్షణార్థికి కనీసం ఒక గ్రామంలో ప్రాక్టికల్ సర్వే పూర్తి చేసిన తర్వాతే శిక్షణ పూర్తయినట్లు పరిగణిస్తామని వెల్లడించారు. నవంబర్ నాటికి తొలి దశలో లక్ష్యంగా పెట్టుకున్న గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి, మిగిలిన గ్రామాలను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. జిల్లా స్థాయిలో నిరంతర పర్యవేక్షణ, సమన్వయంతో రీసర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విసి అనంతరం మాట్లాడారు. రీసర్వేకు సంబంధించి త్వరలోనే లైసెన్స్ సర్వేయర్లతో సమన్వయ సమావేశం నిర్వహించి వారికి తగిన సూచనలు చేయాలన్నారు. రాజోలి, ఎర్రవల్లి మండల కేంద్రాల్లో తహసిల్దార్ కార్యాలయాలతో పాటు గద్వాల, అలంపూర్ లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవన నిర్మాణాలకు అవసరమైన స్థలాలను గుర్తించాలన్నారు. భూభారతి, సాదా బైనమా, తదితర దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, సర్వే ఏడి నూకరాజు పాల్గొన్నారు.

# అంతరాలు లేని సమాజమే కమ్యూనిస్టుల లక్ష్యం

**భద్రాచలం అక్షిత న్యూస్ :** దేశంలో అంతరాలు లేని సమ సమాజ స్థాపనే కమ్యూనిస్టుల ఏకైక లక్ష్యమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు అన్నారు. దేశంలో ప్రస్తుతం ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని, అరాచక పాలన కొనసాగుతోందని ఆయన విమర్శించారు. దేశ ప్రజల సంక్షేమం, ఉపాధి, విద్య, వైద్యం వంటి మౌలిక సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, ప్రజల ప్రయోజనాల కంటే హిందుత్వ ఎజెండా అమలుకే ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. ప్రపంచవ్యాప్తంగా సామాజిక సమానత్వం, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో అనేక దేశాలు కమ్యూనిజం సిద్ధాంతం వైపు చూస్తున్నాయని పేర్కొన్నారు. సమ సమాజ స్థాపన కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమవుతుందని, పేదలు, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల హక్కుల




పరిరక్షణ కోసం ఎంతటి పోరాటాలకైనా కమ్యూనిస్టులు సిద్ధంగా ఉంటారని స్పష్టం చేశారు. పేదల భూములను లాక్కోవడం అన్యాయమని, అలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. దేశ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నిజమైన దేశభక్తులు కమ్యూనిస్టులేనని కూనమనేని సాంబశివరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరు వెంకటేశ్వర్లు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కడియంపై మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు

**వరంగల్, అక్షిత బ్యూరో:** కడియం శ్రీహరి పై పార్టీ పరం గా చర్యలు తీసుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు కొండా సురేఖ విజ్ఞప్తి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో భేటీ అయిన మంత్రి కొండా సురేఖ.స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై ఫిర్యాదు చేసిన మంత్రి కొండా సురేఖ కడియం శ్రీహరి పై పార్టీ పరం గా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి మహిళా మంత్రి ని టార్గెట్ చేస్తూ జిల్లా రాజకీయాల్లో తనను ఇబ్బంది పెడుతున్న కడియం పై చర్యలకు డిమాండ్. బుదవారం ముఖ్యమంత్రి కి సైతం



మంత్రి హోదాలో ఫిర్యాదు .మంత్రి సురేఖ విజ్ఞప్తి పై స్పందించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కడియం శ్రీహరి , కొండా సురేఖ వివాదాన్ని పరిష్కరిస్తానని కొండాకు హామీ ఇచ్చిన పీసీసీ ఛీఫ్ మహేష్ త్వరలో నే ఈ ఇష్యూ పై ఒక నిర్ణయం తీసుకుంటానని కొండా సురేఖ కు హామీ ఇచ్చిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.

## పాఠశాలలు, కళాశాలల వద్ద పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరం

### నార్కోటిక్ ఎస్సై పల్లకొండ సారయ్య



**వరంగల్, అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కళాశాలలు పాఠశాలల వద్ద 200 మీటర్ల దూరంలో ఎటువంటి పొగాకు ఉత్పత్తులు అమ్మ రాదని నిబంధనల మేరకు గురువారం దేశాయిపేట సి కె ఎం కళాశాల, నెహ్రూ మెమోరియల్, దేసాయిపేట ప్రభుత్వ పాఠశాల పరిధిలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని డాగ్ స్క్వాడ్, ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ నార్కోటిక్ సబ్ ఇన్స్పెక్టర్ పల్లకొండ సారయ్య ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నార్కోటిక్ ఎస్సై సారయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే వయసులో పొగాకు ఉత్పత్తులకు అలవాటై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ పోలీస్ కమిషనరేట్ దృఢ సంకల్పంతో కళాశాలలకు పాఠశాలలకు 200 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మరాదనే నిబంధన మేరకు గురువారం దేశాయిపేట విద్యాలయాల పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఈ తనిఖీల్లో లక్ష్మి కిరాణం కట్కూరి బిక్షపతి, గడ్డం శ్యాం కుమార్, సీకేఎం కళాశాల వద్ద ప్రశాంత్ లను పొగాకు ఉత్పత్తులు సిగరెట్లు గుట్కాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి తంబాకు, జరదా, సిగరెట్లు వంటివి అమ్మకూడదని ఇటువంటి తప్పులు మరలా చేయరాదని వారి నుండి సేకరించిన పొగాకు ఉత్పత్తులను ప్రభుత్వానికి స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పజెప్పనున్నట్లు ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో నార్కోటిక్ సిబ్బంది డాగ్ స్క్వాడ్, స్థానిక ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ బ్లూ కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి...

### 'హథ్'గాంలోపనులను పరిశీలించిన ఎంపీఓ సోలామాన్ రాజ్



**లోకేశ్వరం,జులై 9 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు వీలైనంత త్వరగా పూర్తి చేసుకోవాలని మండల పంచాయతీ అధికారి ఎంపీఓ సోలామాన్ రాజ్, సూచించారు.మండలంలోని హథ్'గాం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.పనులు త్వరగా పూర్తి చేసుకుంటే ప్రభుత్వం నుంచి రావలసిన లబ్ధి సమయానికి అందుతుందన్నారు. అనంతరం గ్రామంలోని విఓ భవన నిర్మాణ పురోగతిని, గ్రామపంచాయతీ కార్యాలయ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణపై సంతృప్తి వ్యక్తం చేసిన ఎంపీఓ,అనంతరం గ్రామస్థులకు పెరటి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు...

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
శుక్రవారం | 10 | జూలై | 2026

## గవర్నర్,మంత్రి కి ఘన స్వాగతం పలికిన పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా , రాష్ట్ర సామాజిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ జిల్లాలో నిర్వహించనున్న పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు హనుమకొండకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎన్ఐటీ వరంగల్ అతిథి గృహంలో వారికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమై, వరంగల్ ప్రాంత అభివృద్ధి, విద్యా రంగ పురోగతి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై సంక్షిప్తంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు రేవురు ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు , శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య , రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## ఓటర్ల సవరణ ప్రక్రియను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ మ్యాపింగ్ ప్రక్రియను గురువారం కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ క్షేత్రస్థాయిలో సందర్శించి తనిఖీ చేశారు. నగరంలోని జ్యోతినగర్, మంకమ్మతోట, రేకుర్తి తదితర డివిజన్ల పరిధిలోని ప్రాంతాలలో పర్యటించి బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి నిర్వహిస్తున్న ఓటర్ల నమోదు, మార్పుల ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఎస్ఐఆర్ వేగవంతం, ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, వివరాల నమోదు తదితర విషయాలపై బిఎల్ఓ లకు పలు సూచనలు చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిదిలో ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్ధేశిత గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రతి బిఎల్ఓ వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చూడాలని, నగరంలో ఎక్కడా ఎవరూ విస్మరణకు గురికాకుండా ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా సర్వే చేయాలన్నారు. సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డేటాను ఎలాంటి తప్పులు, సాంకేతిక లోపాలు లేకుండా ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా వంద శాతం పారదర్శకంగా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో, బూత్ లెవల్ అధికారులు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### ఎస్.ఐ.ఆర్. నమోదు ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**జగిత్యాల అక్షితబ్యూరో:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల పట్టణంలోని 37 వార్డులో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా బీఎల్‌వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన



తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు.

ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు.

ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, బి.ఎల్.వో లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదు పై స్పందన...

### పిప్రి పెద్ద చెరువు పనులను పరిశీలించిన డీఆర్ఓ రమేశ్



**లోకేశ్వరం, జూలై 9 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం ప్రజావాణికి అందిన ఫిర్యాదు మేరకు మండలంలోని పిప్రి గ్రామంలో గల పెద్ద చెరువు పునరుద్ధరణ పనులను జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) రాథోడ్ రమేశ్ గురువారం నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సంయుక్తంగా పరిశీలించారు.చెరువు మిగులు నీటి పారుదల వంతెన (సర్ప్లస్ వీర్) ఎత్తును పూర్వం కంటే ఎక్కువగా నిర్మించారని, దీనివల్ల వర్షాకాలంలో నీటి నిల్వ పెరిగి సమీప వ్యవసాయ భూములు ముంపునకు గురవుతాయని, గ్రామానికి ఇబ్బందులు తలెత్తుతాయని ఇటీవల గ్రామస్థులు ప్రజావాణిలో విన్నవించారు.

ఈ నేపథ్యంలో డీఆర్ఓ గురువారం చెరువు కట్ట, సర్ప్లస్ వీర్, నీటి ప్రవాహ మార్గాలను పరిశీలించారు. గతంలో ఉన్న ఎత్తు కంటే అదనంగా పెంచిన ప్రాంతాన్ని గ్రామస్థులు, ఫిర్యాదుదారులు ఆయనకు చూపించి, తమ ఆందోళనను వ్యక్తపరిచారు. కాగా, ప్రభుత్వం ఆమోదించిన సాంకేతిక నమూనా (టెక్నికల్ డిజైన్), అంచనాల ప్రకారమే పనులు చేపడుతున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు డీఆర్ఓకు వివరించారు.

దీనిపై డీఆర్ఓ స్పందిస్తూ.. అసలు డిజైన్లు, సాంకేతిక చిత్రాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించి పనులు నిబంధనల ప్రకారం ఉన్నాయో లేదో ధృవీకరించాలని ఐబీ అధికారులను ఆదేశించారు. ఒకవేళ డిజైన్‌కు విరుద్ధంగా ఏవైనా వ్యత్యాసాలు ఉంటే ఇంజినీరింగ్ ప్రమాణాల ప్రకారం సరిదిద్దాలని సూచించారు. అనంతరం ఆయన గ్రామస్థులతో మాట్లాడి.. సాంకేతిక రికార్డులు, క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా నిష్పాక్షికంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులకు ఇబ్బంది లేకుండా పనులు పారదర్శకంగా జరగాలన్నారు. ప్రజావాణి ఫిర్యాదుపై సమగ్ర వాస్తవ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ పరిశీలనలో ఐబీ ఈఈ అనిల్, తహసీల్దార్ ఎం.సూర్యరావు, ఏఈఈ మనోజ్,ఆర్ ఐ లలిత,పిప్రి సర్పంచ్,అనిత,అశోక్,గ్రామ పెద్దలు,రెవెన్యూ,నీటిపారుదల శాఖల అధికారులు ఫిర్యాదు దారులు తదితరులు పాల్గొన్నారు...

## ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా చేపట్టాలి

### పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన తహసీల్దార్ సూర్యారావు

### నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు




**లోకేశ్వరం,జూలై 9 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలో ప్రత్యేక సత్వర ఓటరు జాబితా సవరణ (సార్) కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ఇందులో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని లోకేశ్వరం తహసీల్దార్ సూర్య రావు,స్పష్టం చేశారు.మండలంలోని వాటోలి,పిప్రి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను గురువారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు.వాట్టొలి లోని పోలింగ్ స్టేషన్ నెం.207, పిప్రిలోని పోలింగ్ స్టేషన్లు 194,195లను సందర్శించి ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు.

ఆయా కేంద్రాల్లో ఓటర్ల కోసం చేసిన ఏర్పాట్లను తనిఖీ చేయడంతో పాటు,బూత్ లెవల్ అధికారులు గ్రామ పెద్దలతో మాట్లాడి సవరణ కార్యక్రమం తీరును అడిగి తెలుసుకున్నారు.

**గడువులోగా పూర్తి చేయాలి..**

భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను బూత్ లెవల్ అధికారులు అక్షరాలా పాటించాలి. అర్హత కలిగిన ప్రతి ఓటరును వ్యక్తిగతంగా సంప్రదించి, అవగాహన కల్పించాలి. ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణలో 100 శాతం లక్ష్యాన్ని సాధించాలి.

ఎన్నికల సంఘం నిర్దేశించిన కాలపరిమితిలోనే ఈ ప్రత్యేక సత్వర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని,నిబంధనల ప్రకారం ఫారాల పరిశీలన జరగాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ బూత్ లెవల్ అధికారులు. ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు...

# గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** గ్రామాభివృద్ధికి మౌలిక సదుపాయాలు, ప్రజలకు ఉపయోగపడే ప్రణాళికలు తయారు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు.

పంచాయతి రాజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో గ్రామ పంచాయతి అభివృద్ధి ప్రణాళికలు అంశంపై చిట్యాల, కొత్తపల్లి గోరి, రేగొండ, మొగుల్లపల్లి, టేకుమట్ల మండలాల సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన అవగహన సదస్సును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే జిఎస్సార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు, ప్రజలకు ఉపయోగపడే ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతిలు ఆదాయ వనరులు సొంతంగా సమకూర్చుకోవాలని సూచించారు.గ్రామాల నుండి దేశ, విదేశాలలో నివసిస్తున్న ప్రముఖులు ద్వారా గ్రామాలు అభివృద్ధికి నిధులు సమకూర్చుకోవాలని తెలిపారు.ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు పోటీతత్వంతో కృషి చేయాలని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా వస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు రూ.320 కోట్లతో మొరంచపల్లి వాగుపై చెక్ డ్యామ్ లు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.పంట కాలువలు సిమెంట్ లైనింగ్ కొరకు 55 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. టిబిఎం 38 ద్వారా 44700 ఎకరాలకు సాగునీరు అందించేందుకు డిపిఆర్ సిద్ధం చేసినట్లు తెలిపారు.





జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు లీడ్ తీసుకోవాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి మొదటి, రెండు, మూడు సంవత్సరాలకు ప్రణాళికలు తయారు చేయాలని, అట్టి ప్రణాళిక సంవత్సరం వారీగా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. గ్రామ, మండల ప్రణాళికలు కనుగుణంగా జిల్లా స్థాయి ప్రణాళిక తయారు చేయనున్నట్లు తెలిపారు. మిషన్ భగీర ద్వారా మంచినీటి సరఫరా చేయాలని ఎక్కడైనా నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురైనట్లయితే ప్రత్యామ్నాయంగా మంచినీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మంచినీటి సమస్య ఎట్టి పరిస్థితిలోను నీటి ఎద్దడి రావోద్దని స్పష్టం చేశారు. తడి, పొడి వ్యర్ధాలు నిర్వహణ 16 ఆర్థిక సంఘం నిధులు వినియోగం పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. గ్రామాల నుండి అభివృద్ధి జరగాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధికి ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఇట్టి శిక్షణ కార్యక్రమాలను వినియోగించి గ్రామాలు అభివృద్ధిని సాధించాలని సూచించారు. జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అట్టి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతను బట్టి మొదటి,రెండవ,మూడు సంవత్సరాలలో పరిష్కరించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు.

ఈసమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య,ఆయా మండలాల సర్పంచులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు..

# గడువులోగా ఎస్ఐఆర్ ఫారాల ప్రక్రియ పూర్తి చేయాలి

## బాసర, తానూర్, కుబీర్ మండలాల్లో కలెక్టర్ భవేశ్ మిశ్రా విస్తృత తనిఖీలు్న ఓటర్లకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశం

**నిర్మల్ అక్షిత బ్యూరో, జూలై 09:** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన బాసర, తానూర్, కుబీర్ మండలాల్లో విస్తృతంగా పర్యటించి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు.

ముందుగా బాసర గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్.. ఎస్ఐఆర్ ఫారాల స్వీకరణ తీరును పరిశీలించారు. ఇప్పటివరకు





పూర్తయిన ఫారాల డిజిటలైజేషన్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫారాలు నింపడంలో ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించారు. సూపర్‌వైజర్లు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

అనంతరం తానూర్ మండలం సింగన్‌గావ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్.. పంపిణీ చేసిన ఫారాలు, తిరిగి స్వీకరించిన ఫారాలు, పూర్తయిన డిజిటలైజేషన్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

కుబీర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలోనూ ఎస్ఐఆర్ పనితీరును పరిశీలించిన కలెక్టర్.. ఓటర్లకు ఫారాలు నింపడంలో సహకరించాలని అధికారులకు సూచించారు. యాప్‌లో నమోదైన వివరాలను పరిశీలించి, సమీపంలోని ఓటరు ఇంటికి వెళ్లి ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిందా లేదా అని స్వయంగా ఆరా తీశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా నిర్ణీత గడువులోగా మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో తహసీల్దార్లు పవన్ చంద్ర, మహేంద్రనాథ్, శ్రీదేవి, ఎంపీడీఓ శ్రీనివాస్, సర్పంచులు వెంకటేష్ గౌడ్, అన్నపూర్ణ, సాయినాథ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వేగవంతం చేయాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రి పాలెం, తుంగపాడు గ్రామాలు, దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామం పోలింగ్ బూత్‌ల పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ నమోదు కార్యక్రమాన్ని గురువారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రత్యక్షంగా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి బూత్‌లో నమోదవుతున్న దరఖాస్తులు, ఓటరు వివరాల సవరణ ప్రక్రియ, అర్హులైన ఓటర్ల నమోదు, అవసర ధ్రువపత్రాల పరిశీలన, ప్రజలకు అందుతున్న సేవలపై ఎమ్మెల్యే సమగ్రంగా జరుగుతుందా లేదా అని ఆరా తీశారు. కార్యక్రమం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులోపు పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

అనంతరం బూత్ లెవల్ అధికారులతో (బిఎల్ఓలు) మాట్లాడిన ఎమ్మెల్యే, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి అర్హుడైన ఓటరుకు న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, ఎవరూ ఇబ్బందులు పడకుండా సేవలు అందించాలన్నా రు. బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఎలు) కూడా పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తూ, ప్రజలకు అవసరమైన సహాయ సహకారమందించాలని, ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా అత్యంత కీలకమని, ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా అధికారులు, బిఎల్ఓలు, బిఎల్ఎలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. రాంలింగయ్య యాదవ్, డి.. స్కైలాబ్ నాయక్, నాగునాయక్, డి. రవితేజ, అంజిరెడ్డి, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, బిఎల్ఓలు, బిఎల్ఎలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘణంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

## పూల బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్, ఎస్పీ



**ములుగు, అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జన్మదినం సందర్భంగా గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిఎల్ఆర్ గార్డెన్స్ లో కాంగ్రెస్ నాయకుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న మంత్రి సీతక్క. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జీ, డీఎస్పీ రవీందర్, సీఐలు, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన సీపీఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి



**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** ప్రపంచ వ్యాప్తంగా నెలకొంటున్న యుద్ధ వాతావరణం మానవాళికి పెను ముప్పుగా మారుతోందని సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకటరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచంలో యుద్ధోన్మాదం మరింత పెరిగిందని విమర్శించారు. ప్రపంచ దేశాలన్నీ శాంతిని కోరుకుంటుంటే ట్రంప్ మాత్రం యుద్ధాలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ రాజకీయ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాల్లో రోజురోజుకు యుద్ధ వాతావరణం పెరుగుతుండటం మానవాళి భవిష్యత్తుకు ప్రమాదకరమని అన్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదవిలోకి వచ్చిన తర్వాత ప్రపంచ వ్యాప్తంగా యుద్ధోన్మాదం మరింత పెరిగిందని విమర్శించారు. ప్రపంచ ప్రజలందరూ శాంతి, సామరస్యాన్ని కోరుకుంటుంటే, యుద్ధాలకు ప్రోత్సాహం లభించే పరిస్థితులు ఏర్పడటం విచారకరమని పేర్కొన్నారు.

యుద్ధాల వల్ల అమాయక ప్రజలే ప్రాణాలు కోల్పోతున్నారని, దేశాల అభివృద్ధి తీవ్రంగా దెబ్బతింటోందని అన్నారు. అంతర్జాతీయ సమస్యలను యుద్ధాలతో కాకుండా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.ప్రపంచ దేశాలన్నీ శాంతి, సామరస్యం, మానవ విలువలను కాపాడే దిశగా అడుగులు వేయాలని, యుద్ధాలకు స్వస్తి పలికి శాంతియుత ప్రపంచ నిర్మాణానికి కృషి చేయాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఇరాన్ అమెరికాల మధ్య ఇటీవల చర్చలు జరిగి ఒప్పందానికి వచ్చాక కూడా ట్రంప్ మళ్లీ యుద్ధం వైపు అడుగులు వేయడం విచారకరమని అన్నారు. అమెరికా ఇరాన్ యుద్ధం పై ప్రధాని మోడీ మౌనం వీడి స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. అమెరికాలో అదాని పై కేసు కొట్టి వేయడాన్ని ప్రస్తావిస్తూ ట్రంప్ మోడీ మధ్య ఏదో ఒప్పందం జరిగిందని అందువల్లే అదానీ పై కేసు కొట్టివేశారని అన్నారు.

## సిరిసిల్లలో ఘనంగా 78వ ఎబివిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ విద్యార్థి దినోత్సవం



**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** 78వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ విద్యార్థి దినోత్సవం ను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని ప్రధాన వీధుల గుండా మహా ర్యాలీ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . . . అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అనేది జ్ఞానం శీలం ఏకత అనే మూడు అంశాలతో ముందుకు వెళుతుందన్నారు. భారత జాతీయ వాదంతో ప్రజాసేవలో, జాతీయ సేవలో ముందుండే ఆర్గనైజేషన్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అన్నారు. విద్యార్థులకు ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి పోరాడి అవసరమైతే జైలు గోడలను కూడా ముద్దాడిన, లాఠీ చార్జీలు జరిగినా, లాఠీ దెబ్బలకు కూడా వెనుకడుగు వేయని వారు ఏబీవీపీ కార్యకర్తలని తెలిపారు. తాము ఏబీవీపీ కార్యకర్తలమని ప్రతి కార్యకర్త గొప్పగా చెప్పుకుంటాడని అలాంటి ఆర్గనైజేషన్ తమదని వివరించారు.

# 25 ఏళ్ల రైతుల కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### అంగరంగ వైభవంగా నూతన వ్యవసాయ మార్కెట్ యార్డుల పాలకవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమం

### హాజరై పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** 25 ఏళ్ల రైతుల కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసిందని వనపర్తి ఎమ్మెల్యే మేఘరెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం బుద్ధారం గండి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం ఉమ్మడి గోపాల్పేట రేవల్లి ఏదుల మండలాల నూతన వ్యవసాయ మార్కెట్ యార్డుల పాలకవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గ సభ్యులను అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దాదాపు 25 సంవత్సరాలుగా మార్కెట్ యార్డులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే రైతుల అవసరాన్ని గుర్తించి రెండు నూతన వ్యవసాయ మార్కెట్ యార్డులను ఏర్పాటు చేసి వారి కలను నిజం చేసిందన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల గురించి గొప్పలు చెప్పుకున్నప్పటికీ, వనపర్తి నియోజకవర్గంలో ఒక్క కొత్త మార్కెట్ యార్డును కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు. రైతుల కష్టాలు పట్టించుకోని వారు ఇప్పుడు రైతుల గురించి మాట్లాడడం విడ్డూరమని అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని చారిత్రాత్మక నిర్ణయాలు అమలు చేస్తోందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, సాగునీటి ప్రాజెక్టుల వేగవంతమైన పూర్తి, విద్యార్థులు, యువత, మహిళలు, వృద్ధులు, నిరుపేదల సంక్షేమానికి అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని, అభివృద్ధి--సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ యార్డు అధ్యక్షుడిగా వెంకటేష్ ని, ఉపాధ్యక్షుడిగా సత్యశిలా రెడ్డిని, డైరెక్టర్లుగా బోటుక చంద్రయ్య, ఠాకూర్ సంతోష్, సురేందర్, సిరిమల్లేష్, తిరుపతయ్య, శ్రీనివాసులు, బాలపీరు జానమ్మ, వేమారెడ్డి దేవేందర్, తేజశ్రీ, రఘు, బంగారి తదితరులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన మార్కెట్ యార్డుల ద్వారా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సమీపంలోనే విక్రయించుకునే అవకాశం లభిస్తుందని రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు మెరుగైన ధరలు పొందేందుకు వీలు కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. రైతు అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పాలకవర్గంతో మార్కెట్ యార్డ్ జిల్లా అధికారిని పుష్పలత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధికారులు గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు, పెద్దలు రైతులు మహిళలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎరుకల గణపతి



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** హైదరాబాద్ ఘట్‌కేసర్‌లో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భూపాలపల్లి జిల్లాకు చెందిన ఎరుకల గణపతి ని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించినట్లు బీజేపీ రాష్ట్ అధ్యక్ష్యులు రాంచందర్ రావు ప్రకటించారు.తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర నాయకత్వంలోకి తీసుకున్నందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్,ఈటెల రాజేందర్ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి కీర్తిరెడ్డి, సీనియర్ నాయకులు వెన్నంపల్లి పాపయ్య, రాంచంద్రారెడ్డి ,జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి కి ఎరుకల గణపతి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**విద్యార్థి పరిషత్ నుండి ప్రారంభమైన ప్రస్థానం**

1999లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి)లో చేరడం ద్వారా గణపతి ప్రజా జీవితం ప్రారంభమైంది.విద్యార్థి సమస్యలు,ఫీజుల భారం, హాస్టల్ సౌకర్యాల కొరత వంటి అంశాలపై నిరంతరం పోరాటం చేశారు.పట్టణ కార్యదర్శి నుంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడి వరకు పలు పదవుల్లో పనిచేసి విద్యార్థి ఉద్యమాల్లో విశేష అనుభవం సంపాదించారు. విద్యార్థి ఉద్యమాల ద్వారా ప్రజల్లో గుర్తింపు పొందిన గణపతి అనంతరం ప్రజా రాజకీయాల్లోకి అడుగుపెట్టి భారతీయ జనతా పార్టీ ద్వారా తన సేవలను విస్తరించారు. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంటి బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ విస్తరణలో కీలక పాత్ర పోషించారు.భూపాలపల్లి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని మున్సిపల్ కౌన్సిలర్‌గా భారీ మెజారిటీతో ఎన్నికై, అనంతరం వైస్ చైర్మన్‌గా ఐదేళ్ల పాటు సేవలందించారు.పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి, నీటి సమస్యల పరిష్కారం, పారిశుధ్యం, పేదల సంక్షేమం వంటి అంశాల్లో ఆయన కృషి విశేషంగా నిలిచింది.ఇటీవల జరిగిన భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో తన భార్య ఎరుకల రేణుక కౌన్సిలర్‌గా గెలిపించడం ద్వారా మహిళల రాజకీయ భాగస్వామ్యానికి ప్రోత్సాహం ఇచ్చారు.

**మలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న గణపతి**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గణపతి చురుకుగా పాల్గొని అనేక నిరసనలు,ఆందోళనలకు నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా అరెస్టులు, జైలు జీవితం కూడా అనుభవించారు.అదేవిధంగా విద్యార్థి, జిల్లా, పట్టణ సమస్యలపై పోరాడుతూ ఎన్నో సందర్భాల్లో అరెస్టులకు గురయ్యారు.రాష్ట్ర రాజకీయాల్లో కూడా ఆయన చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ పిలుపు మేరకు, జిహెచ్ఎంసి, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఎన్నికలు, దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఉపఎన్నికల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం నిరుద్యోగం, రైతు సమస్యలు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, కాలుష్యం వంటి ప్రధాన సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో తన వంతు పాత్ర పోషించేందుకు కట్టుబడి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు..

# వి.బి.జి.రామ్‌జీ పథకాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో శాశ్వత ప్రభుత్వ ఆస్తులు నిర్మించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌లి**

**గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను శాస్త్రీయంగా రూపొందించాలి**

**కనీసం 50 శాతం నిధులను ఆస్తుల సృష్టికే వినియోగించాలిలి**

**రోడ్లు, డ్రైన్లకే పరిమితం కాకుండా గ్రామాల భవిష్యత్ తరతరాలకు ప్రయోజనం చేకూరే పనులు చేపట్టాలి**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పై 10 మండలముల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**జగిత్యాల అక్షితబ్యూరో:** వి.బి.జి.రామ్‌జీ పథకాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో శాశ్వత ఆస్తుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు.

గురువారం జిల్లా కలెక్టరేట్‌లో 10 మండలాలు సారంగాపూర్, బీర్ పూర్, రాయికల్, జగిత్యాల రూరల్, జగిత్యాల అర్బన్, ధర్మపురి, బుగ్గారం, ఎండపెల్లి, వెల్గటూర్, గొల్లపెల్లి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

మాస్టర్ ట్రైనర్/ ఎం.పి.డి.ఓ. చిరంజీవి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, వి.బి.జి.రామ్‌జీ పథకం, నరేగా పథకంలో వచ్చిన మార్పులను వివరించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ,లి 2005లో గ్రామీణ ప్రాంతాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని, గత 21 సంవత్సరాలుగా ఈ పథకం విజయవంతంగా అమలై గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం గణనీయంగా తగ్గిందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు, విద్యా స్థాయి కూడా ఎంతో మెరుగుపడ్డాయని తెలిపారు.



గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని, చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, మంజూరైన నిధులతో పూర్తయిన పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

గ్రామంలోని వనరులను వినియోగించుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.

ప్రతి గ్రామ పంచాయతీ తమ పరిధిలో ఉన్న సహజ వనరులు, స్థానిక ఆదాయ మార్గాలను గుర్తించి, పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ఆర్థికంగా బలోపేతం అయితేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని,ఘన వ్యర్థాల నిర్వహణ ప్రతి ఇంటి నుంచి ప్రారంభం కావాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మారిన పరిస్థితులకు అనుగుణంగా ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో శాశ్వత ఆస్తుల సృష్టే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం వి.బి.జి.రామ్‌జీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గతంలో ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజుల ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఉండగా, కొత్త పథకం ద్వారా గ్రామాలకు ఉపయోగపడే ఆస్తుల నిర్మాణంపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం జూలై 1 నుంచి అమల్లోకి వచ్చిందన్నారు.

గతంలో నరేగా నిధుల్లో అధిక భాగం సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికే వినియోగించారని, కొత్త పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తే గ్రామాలను అద్భుతంగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.

నరేగా పథకంలో ప్రభుత్వ పాఠశాలలకు అదనపు తరగతి గదుల నిర్మాణానికి అవకాశం లేకపోయినా, కొత్త వి.బి.జి.రామ్‌జీ పథకంలో ఆ అవకాశం కల్పించారని తెలిపారు. జిల్లాలో అవసరమైన ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌లు, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, ప్రహరీ గోడల నిర్మాణాన్ని ఈ పథకం ద్వారా చేపట్టాలని సూచించారు.


అదే విధంగా గ్రామీణ గ్రంథాలయాలు, అంగన్‌వాడీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, సోలార్ వీధి దీపాలు, బస్ స్టాండ్లు, గోదాములు, కోల్డ్ స్టోరేజీలు తదితర 318 రకాల అభివృద్ధి పనులను ఈ పథకం ద్వారా చేపట్టే అవకాశం ఉందన్నారు. కేవలం సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికే పరిమితం కాకుండా గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరే పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

మొత్తం నిధుల్లో కనీసం 50 శాతం నిధులను శాశ్వత ఆస్తుల సృష్టికే వినియోగించేలా గ్రామపంచాయతీలు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లు నిర్మించడం అవసరమే అయినప్పటికీ, గ్రామానికి తరతరాల పాటు ఉప యోగపడే ఆస్తులను సృష్టిస్తే ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని ప్రజాప్రతినిధులకు సూచించా రు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి. రాజ గౌడ్, జెడ్పీ సి ఈ ఓ గౌతం రెడ్డి, డి ఆర్ డి ఓ రఘువరన్, డిపిఓ మధుసూదన్, మాస్టర్ ట్రైనర్/ ఎం.పి.డి.ఓ. చిరంజీవి, సంబంధిత జిల్లా అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడిని తట్టుకునే, వర్షాధార పంటలను సాగు చేసుకునే విధంగా

# రైతులకు అవగాహన కల్పించాలి

**వికారాబాద్ :అక్షిత బ్యూరో:** ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువ కురిసే అవకాశం ఉన్నందున పంటల సాగుపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు లు జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలు ఇచ్చారు వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.... నీటి ఆధారిత పంటలు కాకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునే విధంగా అధికారులు రైతులకు తెలియజేయాలన్నారు.




ఎల్ నినో ప్రభావం వల్ల అతి తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని, నీటి ఆధారిత పంటలు వేసినట్లయితే రైతులు నష్టపోతారు అనే విషయాన్ని వారికి స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రిజర్వాయర్లలో నీటి సామర్థ్యం తక్కువగా ఉన్నందున ఆయకట్టు కింద ఉన్న పొలాల్లో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు అంటే కందులు, మొక్కలు, చిరుధాన్యాల పంటలను వేసుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి జిల్లా వ్యవసాయ అధికారి కవిత, ఇరిగేషన్ డిఈ మంజుల సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ కమిషనరేట్లో ముగిసిన భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్





**వరంగల్, అక్షిత బ్యూరో:** గత మూడు రోజుల నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మామూనూరు పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహిస్తున్న భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ గురువారం ఘనంగా ముగిసాయి. మూడురోజుల నిర్వహించిన ఈ డ్యూటీ మీట్‌లో జోనల్ పరిధిలో వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు, మహబుబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్,ప్రొఫెషన్ ఫోటో మరియు వీడియోగ్రాఫీల్లో విభాగాల్లో పోటీపడ్డారు. ఇందులో ప్రతిభ కనబరిచన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ అధికారుల చేతుల మీదుగా పతాకాలను అందజేసారు. ఇందులో వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగానికి 13 గోల్డ్ మెడల్స్ సహా మొత్తం28 పతకాలను సాధించారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం 12, మహబూబాబాద్ జిల్లాకు 13 , ఖమ్మం 9 పతకాలను సాధించారు. ఇందులో రాణించిన పోలీస్ అధికారులు త్వరలో మల్కాజిగిరి కమిషనరేట్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొంటారు.

ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇలాంటి డ్యూటీ మీట్‌ల ద్వారా వృత్తి నైపుణ్యాన్ని సాధించవచ్చుని, కఠోర సాధన చేస్తే కేవలం వృత్తి నైపుణ్యంతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కబరచవచ్చుని. ముఖ్యంగా వృత్తి నైపుణ్యం సాధించడం ద్వారా విధి నిర్వహణలో ఎదురయ్యే పని ఒత్తిళ్ళ అదిగమించవచ్చుని, జోనల్ స్థాయిలో కబరిచిన ప్రతిభనే రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. విజయవంతంగా ఈ పోటీలను ముగించడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందనలు తెలియజేసారు.

ఈ కార్యక్రమములో, అదనపు డిసిపిలు శ్రీనివాస్, బాలస్వామి, ఏసిపిలు, సురేంద్ర , డి. ఎస్పీలు శ్రీనివాస్ , సాంబరాజు, ఆర్.ఐలు సతీష్ , ఇన్స్‌స్పెక్టర్లు, క్రాంతి కుమార్ఎ, విశ్వేశ్వర్ఐ, ఎస్ . ఐ విజయ్ కుమార్ , ఆర్.ఎస్.ఐ శ్రవణ్ కుమార్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## వరంగల్ జిల్లా బీజేపీ పార్టీ దార్మిక విభాగం కన్వీనర్ మడిపెల్లి నాగరాజు



**కాశీబుగ్గ , అక్షిత న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి ధార్మిక విభాగం వరంగల్ జిల్లా కన్వీనర్ గా మడిపెల్లి నాగరాజు గౌడ్ కాశీబుగ్గ ప్రాంతం వారు , జిల్లా కో.కన్వీనర్ గా బజారు హనుమంత్ శర్మ , జిల్లా జాయింట్ కన్వీనర్లుగా పేరాల జగదీశ్వర్,బొల్లెపల్లి మహేష్ గౌడ్,పైళ్ళ నరేందర్, కొంగ రజిత,వారిని,నియమించడం జరిగింది. ఈ నియామక పత్రాలను రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు నుండి అందుకోవడం జరిగిందని వారు తెలిపారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి జూలై 10న విద్యాసంస్థల బంద్

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు**



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జూలై 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు అన్నారు కల్వకుర్తి పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు పూర్తికావస్తున్న విద్యారంగ సమస్యలు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు రాష్ట్రంలో 27 వేల విద్యాసంస్థలను నాలుగువేలకు కుదించి పేద విద్యార్థులకు విద్యను అందరిని ద్రాక్షగా చేయాలని చూస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేక వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వంటి వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ కమిటీలు వేయాల్సి ఉండగా వెయ్యకుండా విద్యా వ్యాపారికరణకు ప్రభుత్వమే ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు ఈ సమస్యల పరిష్కారం కోసం జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన అన్నారు ఈ బందుకు విద్యావంతులు మేధావులు విద్యాసంస్థల యాజమాన్యాలు అందరూ సహకరించి విజయవంతం చేయగలరని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రామార్జున్ ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు రవి శివ డివైఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్ విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మహాదేవుని శ్రీనివాస్



**కొమురవెల్లి అక్షిత న్యూస్:** కొమురవెల్లి గ్రామానికి చెందిన పోతుగంటి యాదగిరి విజయ కుమారుడు భరత్ కుమార్ వివాహము సాత్వికతో సిద్దిపేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ గార్డెన్స్ లో వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ హాజరైనూతనవధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారిదాంపత్య జీవితంఆనందంగా, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు,బంధుమిత్రులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# వన మహోత్సవానికి మొక్కలను సిద్ధం చేయాలి

**నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** వన మహోత్సవానికి నగరపాలక సంస్థ నర్సరీల్లో పెంచే మొక్కలను సిద్ధం చేయాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "వన మహోత్సవ" కార్యక్రమంలో భాగంగా గురువారం కరీంనగర్ నగరంలోని పద్మానగర్ బుల్ సెమన్ సెంటర్ ఆవరణలో గల నగరపాలక సంస్థ "నర్సరీ" ని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సందర్శించారు. నర్సరీ పరిసరాల్లో పర్యటించి పెంపకం చేస్తున్న వివిధ రకాల పూల మొక్కలు, పండ్ల మొక్కలు, ఔషధ మొక్కలతో పాటు ఇతర మొక్కలను తనిఖీ చేసి పరిశీలించారు. నగరపాలక సంస్థ పరిదిలో చేపట్టబోయే " వన మహోత్సవానికి" నర్సరీల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న మొక్కల రకాలు, వాటి సంఖ్యా వివరాలను ఇంజనీరింగ్ అధికారులు, నర్సరీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పండ్ల మొక్కలు పూల మొక్కలు ఔషధ మొక్కలు వారిగా ప్రస్తుతం ఎన్ని మొక్కలు సిద్దంగా ఉన్నాయనే నివేదికను సేకరించారు. నర్సరీ లో పెంపకం చేస్తున్న మొక్కల సంరక్షణ చర్యల పై ఆరా తీశారు. పలు సూచనలు చేస్తూ ఇంజనీరింగ్ అధికారులు, నర్సరీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిదిలో చేపట్టబోయే "వన మహోత్సవం" ను అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. నగర వ్యాప్తంగా వివిధ పద్దతుల్లో మొక్కలు నాటేందుకు నిర్దేశించుకున్న లక్ష్యానికి సరిపడా నర్సరీల మొక్కలను సిద్ధం చేయాలన్నారు. నగరపాలక సంస్థ ద్వారా నర్సరీల్లో పెంచే మొక్కల సంరక్షణ చర్యల పై ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని నర్సరీ సిబ్బందిని హెచ్చరించారు. నగర వ్యాప్తంగా చేపట్టే " వన మహోత్సవానికి " గుర్తించిన స్థలాల ప్రకారం మొక్కలు నాటేందుకు గుంతలను పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సీజన్ లో పెద్ద సంఖ్యలో వివిధ పద్దతుల్లో మొక్కలు నాటేందుకు అధికారులు చర్యలు తీస్కోవాలన్నారు. గుర్తించిన స్థలంలో ఉన్న సాయిల్ కు అనువైన మొక్కలను ఎంపిక చేయాలని నాటిన ప్రతి మొక్క జీవించేలా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. గుంతలు తీసిన స్థలాల్లో మొక్కలు నాటే ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ నర్సరీలను మరింతగా అభివృద్ధి చేసి, భవిష్యత్తు అవసరాలకు సరిపడా పెద్ద సంఖ్యలో నాణ్యమైన మొక్కలను పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు, నర్సరీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈఈ లచ్చిరెడ్డి, ఏఈ నర్మధ, నర్సరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారికి నాణ్యమైన విద్యను అందించాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్**

**ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజాగౌడ్ అన్నారు**



**జగిత్యాల అక్షితబ్యూరో:** ఈ రోజు స్థానిక ఓల్డ్ హైస్కూల్ జగిత్యాలలో జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు నిర్వహించే ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు, వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పైన విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కల్పించాలని వారన్నారు. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో అత్యున్నత ఫలితాలు సాధించినందుకు ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరకు ఇజిఎస్ మరియు డిఎంఎఫ్టి నిధులు కేటాయిస్తున్నాము అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థుల సంఖ్య రాష్ట్రం లో మన జిల్లా రెండవ స్థానంలో ఉందని అంతే కాకుండా మూతబడ్డ పాఠశాలలను పున ప్రారంభం చేయడంలోను మన జిల్లా రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో ఉందని అంతే కాకుండా అందులో చేరిన విద్యార్థుల సంఖ్యలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, మండల విద్యాధికారి చంద్రకళ, పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, రిసోర్స్ పర్సన్స్ పరమేశ్వర్, జగదీశ్వర్, రాజకుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష-2027కు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్-2027 ద్వారా 2027-28 విద్యా సంవత్సరానికి వట్టెం 6వ తరగతిలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు జూలై 31, 2026 చివరి తేదీ అని పేర్కొన్నారు. అభ్యర్థులు లేదా వెబ్‌సైట్ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష నవంబర్ 28, 2026న నిర్ణయించిన పరీక్షా కేంద్రాల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. జిల్లాలో అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి కోరారు. అలాగే విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు ప్రవేశాలపై విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.